



# అనంత ప్రభ

తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5

ఆదివారం 05 - 01 - 2024


# ప్రభుత్వ పథకాల నిర్వీర్యం పై ప్రజల్లో మొదలైన వ్యతిరేకత మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి

- సర్పంచులు, ఎంపీటీసీలు జడ్పీటీసి లతో ప్రత్యక్ష సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే
- అలివిగాని హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం
- అమలుకు నోచుకోని సూపర్ సిక్స్ పథకాలు,ప్రజల్లో మొదలైన వ్యతిరేకత, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి.
- పాలనలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, అభివృద్ధి సంక్షేమమే వైసీపీ ప్రధాన అజెండా



కూడేరు, జనవరి 4(అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం స్థానిక మండల కేంద్రంలోని వైసిపి పార్టీ కార్యాలయంలో జడ్పీటీసీలు ,ఎంపీటీసీలు సర్పంచు లతో ఉరవకొండ నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి శనివారం రోజున ప్రత్యక్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి, ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి పార్టీ భవిష్యత్ కార్యాచరణ మరియు కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాల అమలుకు నోచుకొని తదితర ప్రధాన అంశాలు చర్చించారు. వైసిపి పార్టీ పాలనలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల అభివృద్ధి సంక్షేమమే ప్రధాన అజెండా అని వై.విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి దాదాపు తొమ్మిది పది నెలలు అవుతున్న ఇంతవరకు ప్రజా పరిపాలన గురించి దృష్టి సాధించలేకపోవడం, శుక్రవారం జరిగినటువంటి క్యాబినెట్ సమావేశంలో ప్రజా ప్రయోజనాల గురించి ప్రస్తావించకపోవడం, అధికారాన్ని చేపట్టిన యెనిమిది నెలలకే లక్ష కోట్ల రూపాయలు అప్పు చేయడం, అది కూడా ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చలేకపోవడం,సూపర్ సిక్స్ పథకాలతో అధికారాన్ని చేపట్టి ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలను పై క్యాబినెట్ సమావేశంలో ప్రస్తావని కి రాకపోవడం చాలా బాధాకరమని రైతులకు ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేర్చలేకపోవడం రైతులకు ఇచ్చినటువంటి హామీలలో ప్రతి సంవత్సరం మే నెల ఆఖరి కల్ల రైతులకు ఇస్తానని చెప్పినటువంటి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించలేకపోవడం, అదేవిధంగా స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థులకు ప్రతి ఏటా 15000 రూపాయలను ఇస్తామని చెప్పిన ఇవ్వలేకపోవడం, అలాగే నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఊసే లేకుండా పోవడం, అలాగే ప్రతి మహిళకు నెలక 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన హామీని అమలు చేయలేకపోవడం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి విషయానికొస్తే ప్రభుత్వ బస్సులయితే తిరుగుతున్నాయి గాని ఉచిత ప్రయాణం మాత్రం అమలు కాకపోవడంతో మహిళలు కూడా బహిరంగంగా చర్చించుకుంటున్నారు. తెలుస్తోంది. ఇలా ఎన్నో రకాల ప్రజలకు ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ పథకాలు నిర్వీర్యం అయ్యాయని పథకాలకు కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్న ప్రజా వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోందని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. అదేవిధంగా వైసీపీపై ఉన్న ద్యాస రాష్ట్ర అభివృద్ధి సంక్షేమపై లేకపోవడం, ఇచ్చిన హామీలను, వాగ్దానాలపై ద్యాస లేకపోవడం చాలా దారుణమని అన్నారు. నాడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిగిపోయే నాటికి 6.4 లక్షల కోట్ల రూపాయలు అప్పుడు ఉంటే వైసిపి పై బురదజల్లే కార్యక్రమాలలో భాగంగా అబద్దాలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిగిపోయినట్టుకి 10 లక్షల కోట్లు ఉందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని వై. విశ్వేశ్వర్ రెడ్డి రెడ్డి పేర్కొన్నారు. నాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను ఇచ్చినట్టుగా 99% హామీలను అమలు చేసి ప్రజలు ను ఆదుకోవడం జరిగింది. ఈ అప్పులన్నీ కూడా సమాజం కోసం చేసినటువంటి అప్పులేనని వై. విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను ఆదుకుంటానని చెప్పిన వాగ్దానాలను నేడు అధికారాన్ని చేపట్టి ఇచ్చిన వాగ్దానం నెరవేర్చకపోవడంతో ప్రజల్లో పూర్తిగా కూటమి పోవటం పై నమ్మకం రోజురోజుకు క్షీణిస్తోందని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమపై దృష్ట సాధించలేకపోవడం ప్రజా వ్యవస్థ నిర్వీర్యం చేయడంతో అనతి కాలంలోనే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. నాడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం ఎంతో కృషి చేయడంతో పాటు గడపగడపకే సంక్షేమన్నా అందించి ప్రజల గుండెల్లో స్థిర సాయిగా నిలిచిపోయారని త్వరలోనే ప్రజా సేవకుడు ప్రజల అభిమాన నాయకుడు త్వరలో రాని వస్తాడని ప్రజలు కష్టాలన్ని తీరిపోయి ప్రజల సుభిక్షంగా ఆనందంగా గడిపే రోజులు త్వరలోనే వస్తాయని ప్రజలు ఎవరూ కూడా అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని పేద ప్రజల కోసం గడపగడపకు సంక్షేమన్ని అందించే అభిమాన నాయకు డు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రానే వస్తాడని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ప్రజలకు మరోసారి తెలియజేశారు.

---

## ఎస్సి కుల గణన సోషల్ ఆడిట్ ను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లండి....

తాడిపత్రి, జనవరి 4 (అనంత ప్రభ)

తేదీన అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండల.తాసిల్దారును. కలిసిన అనంతపురం జిల్లా ఎంఆర్పీఎస్ దండోరా వర్కింగ్ ప్రెసిడెంట్ టి ఆదినారాయణ మాదిగ వారి బృందం.

అభినవ అంబేద్కర్ మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారి ఆదేశం మేరకు..ఎస్సి కుల గణన సోషల్ ఆడిట్ విషయమై స్థానిక పెద్ద పప్పూరు మండల తాసిల్దార్... గారిని జిల్లా ఎమ్మార్పీఎస్ దండోరా వర్కింగ్ ప్రెసిడెంట్ టీ ఆదినారాయణ మాదిగ వారి బృందం కలిసి ఎస్సి వర్గీకరణ లక్ష్యసాధనకై ఎమ్మార్పీఎస్ అధినేత మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారు గత 30 సంవత్సరాలుగా నిరంతరం అలుపెరగని పోరాటం చేశారని అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వన్ మాన్ కమిషన్... గౌరవ రాజీవరంజన్ మిశ్రా కమిషన్ ని ఏర్పాటు చేయడమే .ఎస్సి కుల గణన సోషల్ ఆడిట్ ని ప్రతి సచివాలయం ముందు ప్రదర్శించారు కానీ మాదిగ పల్లెలో కొన్ని సచివాలయాల్లో సమాచారం లేదు కనుక ప్రతి సచివాలయ పరిధి లోని. మాదిగ పల్లెల్లో దండోరా వేయించి ఎస్సి కుల గణన సోషల్ ఆడిట్ లో సరి చేసి సక్రమమైన నివేదిక ఇచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని ఈనెల 7.తేదీ లోపు తొందరగా నివేదిక వచ్చేటట్టు చర్య తీసుకోవాలని.

కొన్ని గ్రామాలలో ఎస్సీ మాదిగ బదులు.. ఎస్సీ ఆది ఆంధ్ర అని నమోదు చేశారని కొన్ని లిస్టులో మాదిగ అని ఉన్నది హిందూ మతం అని లేదు కొన్ని గ్రామాలలో కొందరి పేర్లు కూడా లిస్టులో సర్వేలో లేవని అలా చేయడం వల్ల నష్టపోయేది మేమేనని..సబ్ కాస్ట్ వైఎస్ ఎస్సి మాల అయితే మాల హిందువు అని ఎస్సి మాదిగ అయితే మాదిగ హిందూ అని రికార్డుల్లో నమోదు చేయాలని...

పెద్దపప్పూరు మండల తాసిల్దారు.బాలాజీ రాజు గారికి విజ్ఞప్తి చేసి




వినతిపత్రం ఇవ్వడం జరిగింది దానికి తాసిల్దార్ గారు స్పందించి నేను ఎంపీడీవో ఇద్దరం కలిసిఈరోజే వీఆర్వో పంచాయతీ సెక్రెటరీ సమావేశం పెట్టుకొని చెబుతానని ఎస్సి కులగణన సోషల్ ఆడిట్ పారదర్శకంగా పూర్తికావడానికి తప్పనిసరిగా సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగినది.ముచ్చుకోట. చిక్కేపల్లి .తబ్జుల. ఏంటమ్మా ఇది దేవుని పూలపాడు పెద్దయొక్కలూరు సచివాలయాలకు వెళ్లి నోటీసు బోర్డులో ఏర్పాటు చేసిన లిస్టును పరిశీలించి క్షేత్రస్థాయిలో పరిశీలించి సక్రమంగా సరిచూసి నివేదికను ఇవ్వాలని సెక్రటరీలకు వినయపూర్వకంగా తెలియజేయడం జరిగింది.తాడిపత్రినియోజవర్గంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు ఎస్సీ కుల గంగన్న సర్వేలో భాగస్వాములై సక్రమమైన నివేదికను అందించేందుకు ముందుండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్దపప్పూరు ఎమ్మార్పీఎస్ నాయకులు దారం బాలనాగన్న నరసాపురం ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దిరాజు శివ ఆదిమూర్తి నారాయణ పసులూరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## నకిలీ ఇంటి పట్టాలతో ప్రజలను బురిడీ కొట్టిస్తున్న రియాల్టర్

అనంతపురం, జనవరి 4 (అనంత ప్రభ)

అనంతపురం మండలం స్థానిక మండలానికి చెందిన బండి ఆనందరావు అనే వ్యక్తి స్థానిక మండలంలోని ప్రజలకు ఏ నారాయణపురం పంచాయతీ కోడిమి గ్రామంలో సర్వేనెంబర్ 148-1 లో ప్రజలకు తక్కువ రేట్ కు ప్లాట్లు ఇస్తామని చెప్పి ప్రజలను నమ్మించి ఒక్కో ఫ్లాట్ 1.5 లక్షల రూపాయలకు విక్రయించి సొమ్ము చేసుకుంటూ ప్రజల మోసం చేస్తూ ప్రజల పైన కుచ్చుటోపి పెడుతున్నాడు. దాంతో ఈ ఘరానా మోసగాడు చేసినటువంటి మోసాలకు ప్రజలు ఆర్థికంగా నిండా మోసపోయే ప్రమాదం ఉందని ప్రజలు ఎవరు కూడా బండి ఆనందరావుని నమ్మి కొని ఎవరు మోసపోవద్దని లబ్ధిదారులు వాపోయారు. అదే అనంతపురం గ్రామానికి చెందిన సుంకమ్మ భర్త రామప్ప నాయక్ వద్ద ₹దాదాపు మూడు లక్షల రూపాయలు తీసుకొని నీకు ఫ్లాట్ చూపించి పట్టా ఇస్తామని చెప్పి ఫోర్జరీ సంతకాలతో పట్టాలను 2018 డేటెడ్ ఫైల్ నెంబర్ 157/1428 తయారు చేయించి నకిలీ పట్టాను ఆమె చేతిలో పెట్టాడు. దాంతో ఇది నిజమైన పట్టానని నమ్మి తాసిల్దార్ కార్యాలయంలోని రెవెన్యూ అధికారులకు చూపించి బండి ఆనంద్ రావు నుండి మేము కొన్నటువంటి పట్టాకు సర్వే హద్దులు చూపించాలని రెవెన్యూ అధికారులను అడగగా ఇది నకిలీ పట్టా అని తేలడంతో సర్వే నంబర్ 148-1 లో బాధితులకు ఇచ్చినటువంటి పట్టాలు అన్ని కూడా నకిలీ పట్టాలే నని,బాధితులు వాపోయారు. దాంతో బండి ఆనంద్



రావు ని నమ్మి ప్లాట్లు ఎవరు కొనవద్దని కొంటె నిండా మునిగిపోయి ప్రమాదం ఉందని దాంతో ప్లాట్లు కొన్నవారికి ఏమి చేయాలో దిక్కుతో వచ్చిన పరిస్థితుల్లో బాధితులు లబోదిబోమంటున్నారు. 148-1 సర్వే నంబరు లో బండి ఆనందరావు అటువంటి ప్లాట్ లన్ని కూడా నకిలీ పట్టాలు కావడంతో సమస్యను బాధితులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకోవడానికి సిద్ధమయ్యారు. సర్వే నంబర్ 148-1 లో ఆనందరావు అమ్మ ఇటువంటి ఫ్లాట్ల నకిలీ పట్టాలను ఉన్నత అధికారులు పూర్తిగా పరిశీలించి బండి ఆనంద్ రావు పై చర్యలు తీసుకోవాలని బాధితులకు న్యాయం చేయాలని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

## విద్యార్థిని చిన్న తిప్పమ్మ మృతికి కారకులు అయిన వారిని వెంటనే అరెస్టు చెయ్యండి

అనంతపురం, జనవరి 4 (అనంత ప్రభ)

అనంతపురం లో ఉన్నటువంటి తేజ జూనియర్ కళాశాలలో జరిగిన విద్యార్థిని ఆత్మహత్యపై నిజాలు తేల్చాలని తేజ జూనియర్ కళాశాలను సీజ్ చేయాలని ఈ రోజు పీడీ.ఎస్.యూ ఆధ్వర్యంలో కణేకల్ మండలం డా "బిఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ 1బి1బి2025 తేదీన తేజ జూనియర్ కళాశాల నందు బైపీసీ ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నటువంటి చిన్న తిప్పమ్మ పాల్తూరు గ్రామం విడపనకల్లు మండలానికి సంబంధించినటువంటి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగింది. ఆత్మహత్య చేసుకున్న ఆ విద్యార్థికి తగిన న్యాయం చేయాలి. తేజ జూనియర్ కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ఆ కళాశాలను సీజ్ చేయాలని ఆ కళాశాలపై చర్యలు తీసుకోవాలని




ఆ విద్యార్థిని ఆత్మహత్యపై సమగ్ర విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ కణేకల్ మండలం అధ్యక్షులు మహీంద్ర, కార్యదర్శి బాబా పకృద్దీన్,విజయ్,శర్మస్, ఆనంద్,రాము, మంజు, చరణ్, శివ, లాలు ప్రసాద్, సునీల్, తదితరులు పాల్గొనడం జరిగింది

## విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడమే ఓటమి ప్రభుత్వ

ఆత్మకూరు, జనవరి 4 (అనంత ప్రభ)

రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం ద్వారా వారి ఆకలి తీర్చడమే లక్ష్యమని ఆత్మకూరు మండల టిడిపి కన్వీనర్ బోయగంతి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం స్థానిక జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లక్ష్మీ నాయక్, ఎంపీడీవో లక్ష్మి నరసింహ స్వామి, మండల విద్యాశాఖ అధికారి నరసింహారెడ్డి, ఎంఈఓ 2 రామాంజనేయులు, ఇతర అధికారులతో పాటు, ఆత్మకూరు మండల టిడిపి కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులతోపాటు, రాష్ట్ర యువజన టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ నారాయణస్వామి, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, కందుల ఓబుళపతి, పూల



ఓబుల్ పతి, పలమసి సూర్యనారాయణ, అదెప్పా ఆనంద్, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన మధ్యాహ్న భోజన పథకానికి ప్రముఖ అన్నదాన సేవకురాలు డొక్కాసీతమ్మ పేరు మీదుగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అని పేరు నామకరణం చేసినట్టు, ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందము, స్థానిక మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనం ప్రారంభం

అనంతపురం, జనవరి 4 (అనంత ప్రభ)

డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనం ప్రారంభం చేసిన సందర్భంగా శ్రీ దగ్గుపాటి ప్రసాద్ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు కె ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవ పాల్గొన్న అనంతపురం అర్బన్ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తో కలిసి విద్యార్థి విద్యార్థులకు భోజనం వడ్డించిన టిడిపి నాయకులు మాజీ మేయర్ స్వరూప, దగ్గుపాటి రాజా,వ్యక్తిగత కార్యదర్శి



శ్రీరాములు, మైనార్టీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, ఇస్మాయిల్ మాజీ ఎంపిపి, డిప్యూటీ డిఇఓ శ్రీనివాస్, నాగరత్న ప్రిన్సిపల్ మరియు కళాశాల సిబ్బంది

## కిషోరి వికాసముపై అవగాహన కల్పించిన అధికారులు



యాడికి, జనవరి 4 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ భవనంలో యాడికి ఎస్ఐ వెంకటరమణ, ఈఓఆర్డి శశికళ, సిడిపిఓ షాహిద్ బేగం ఆధ్వర్యంలో కిషోరి వికాసము పై సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ నైతిక విలువలను పెంపొందించేలా అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు, టీనేజీ బాలికలపై శారీరక మానసిక స్థితిపై ఖచ్చితంగా అవగాహన పెంచాలని, మహిళలపై చిన్న పిల్లలపై వేధింపులు, బాల్య వివాహాలు, మహిళలపై అఘాయిత్యాలు నేరాలను అరికట్టే దిశగా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు, ఈ కార్యక్రమంలో ఏపిఎం చంద్రశేఖర్ సచివాలయ మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన మండల విద్యాధికారి



యాడికి, జనవరి 4 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని యాడికి మండల విద్యాధికారి కాశప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా కాశప్ప మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా ఇంటర్ విద్యార్థులకు భోజన వసతి ప్రభుత్వము ఏర్పాటు చేసిందని, విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి పడుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వము ఇంటర్ కాలేజీలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు, విద్యార్థులు బాగా కష్టపడి మంచి మార్కులు తెచ్చుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు

## తేజ జూనియర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు ఆందోళన



ఉరవకొండ, జనవరి 4 (అనంత ప్రభ)

తేజ కళాశాల గుర్తింపు రద్దు చేసి కళాశాలను వెంటనే సీజ్ చేయాలని శనివారం ఇసా,, పి డి యస్ యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ ఐ ఓ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఆర్ఐఓ కళాశాలపై చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైనారని సంఘాల నేతలు దుయ్య బట్టారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు దాసోహం అయిన ఆర్ ఐ ఓ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

విద్యార్థి సంఘాలతో ప్రైవేట్ కార్పొరేటర్ వినతి పత్రం తీసుకోవడానికి నిరాకరించిన నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఆర్ ఐ ఓ కార్యాలయ తలుపులకు వినతి పత్రం అతికించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కిష్ట , సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వేమన , ఐసా జిల్లా కన్వీనర్ సి. బాలకృష్ణ, జిల్లా నాయకులు భీమేష్, పి డి యస్ యు జిల్లా కోశాధికారి బండారు శంకర్, మరియు ప్రజా సంఘాల నాయకులు నరేష్ , ప్రవీణ్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారి పై అధికారులు చర్యలు తీసుకోవాలి



ఆదోని, జనవరి 4 (అనంత ప్రభ)

ఆదోని మండలం కపటి గ్రామ ప్రధాన రహదారి గుంతలమయంతో నిండిపోయింది ప్రధాన రహదారి వాహనదారులు ఇబ్బంది గురవుతున్నారు. కావున ఆదోని నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి గారు దృష్టికి తీసుకెళ్లాం ప్రసాద్ రెడ్డి గారు ప్రధాన రహదారిపై కపటీ యుత్ వారితో జనవరి 4 చర్చించారు సైకిల్ మోటార్స్ ఆటో డ్రైవర్ బస్సు డ్రైవర్లు చిన్నపిల్లలు స్కూల్ బస్ డ్రైవర్ ప్రయాణికులు చాలా ఇబ్బందికి అవుతున్నారు ఇది త్వరగా రవాణా శాఖ వారి దృష్టికి తీసుకువెళ్లాలని కపటి గ్రామ ఆదోని నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి గారు ప్రభుత్వంపై మండిపడ్డారు దీన్ని ఖండించారు రెడ్డిగారు సహకారంతో కపటి యూత్ ముందుకు వెళుతున్నాము గంధాల వినోద్ కుమార్ గంధాల విజయ్ కుమార్ గంధాల ప్రణయ్ కుమార్ గుమ్మాల రవికుమార్...

## శ్రీ కృష్ణ దేవరాయలు విశ్వవిద్యాలయం ఉపకులపతి కి సత్కారం



అనంతపురం, జనవరి 4 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు మాజీ ఐ. ఏ. ఎస్. అధికారి మరియు అనంతపురం నందు వివిదా హెూదాలో పని చేసిన వేక్తి అనంతపురం జిల్లాలో ప్రతి ఒక అధికారికి తెలిసిన వేక్తి ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం పత్తిపాడు నియోజకవర్గం యమ్. యల్. ఏ. రాంజినేయులు ఈరోజు అనంతపురం శ్రీ కృష్ణ దేవరాయలు విశ్వవిద్యాలయం ఉపకులపతి గారిని సత్కరించిన అనంతపురం ఇన్ఫామ్ సభ్యులు....

## అధికారి తీరుపై సచివాలయ ఉద్యోగుల నిరసన





యాడికి, జనవరి 4 (అనంత ప్రభ)

యాడికి మండలంలోని సచివాలయ ఉద్యోగులు అనకాపల్లి జిల్లాలో సచివాలయ ఉద్యోగి పట్ల అమర్యాదగా ప్రవర్తించిన అధికారి తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ ఈ వో ఆర్డీ శశికళ మరియు ఏవో నాగేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో మండల అధికారి సచివాలయ ఉద్యోగిని దురుసుగా, అమర్యాదగా వ్యవహరించిన తీరును అనంతపురం జిల్లా సచివాలయ ఉద్యోగుల జేఏసీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని, మా పట్ల అధికారులు సాటి మనుషులు అనేది లేకుండా ఇంత చులకనగా హేళనగా చూడడం బాధాకరమని, గతంలో కూడా ఇటువంటివి ఎన్నో జరిగాయని, ఇటువంటి అవమానకర చర్యలు ఎక్కడా జరగకుండా చర్యలు తీసుకోవాలని మండల అధికారుల ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు

## వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు




కూడేరు, జనవరి 4 (అనంతప్రభ )

కూడేరు మండలం మండల కేంద్రంలోని బళ్ళారి అనంతపురం జాతీయ రహదారిపై సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు శనివారం రోజున వాహనాల తనిఖీలు నిర్వహించి వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. సిఐ రాజు వాహనదారులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి. వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి లు లేకుండా వాహనాలు నడప రాదన్నారు . త్రిబుల్ రైడింగ్, అతివేగం ప్రమాదాలకు కారణమని అతివేగంగా ప్రయాణించి ఇతర ప్రాణాలకు ప్రమాదం కారాదన్నారు.ప్రతి ఒక్కరు నెమ్మదిగా వాహనాలు నడుపుతు గమ్యాన్ని చేరుకోవాలని ఓవర్ లోడ్ తో ఆటోలలో ప్రయాణీకులను తరలించరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫారం ధరించాలని, పరిమితమైన సీట్ల మేరకే ప్రయాణించాలన్నారు. మీ మీద ఆధారపడి మీ కోసం ఎదురుచూసే మీ కుటుంబ సభ్యులను భార్యాబిడ్డలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలు నడుపుతు గమ్యానికి చేరుకోవాలన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్, ఏ ఎస్ ఐ శివ శంకర్, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాన సేవకు ప్రతిరూపం డి ఈ మేనగ వెంకటేశులు.

### - 19 సంవత్సరాలుగా అన్నదాన సేవకుడిగా భక్తుల గుర్తింపు



ఉరవకొండ, జనవరి 4 (అనంత ప్రభ)

అన్ని జన్మలలోకెల్లా మానవజన్మ ఎంతో గొప్పది. ఉత్తమ జన్మగా పుట్టిన మనిషి సమాజానికి ఏదో సేవ చేయాలి. దానాలలో కెల్లా అన్నదానం ఎంతో గొప్పది. అందుకే ఆయన గత 19 సంవత్సరాలుగా నిరాఘాటంగా అన్నదాన సేవకు ప్రతిరూపంగా నిలిచారు.

ఉరవకొండ పట్టణానికి చెందిన కీర్తిశేషులు మీనుగ మారెప్ప అలియాస్ పత్రాల మారెప్ప కుమారులు మీనుగ వెంకటేశులు పట్టణములోని ప్రముఖ అయ్యప్ప స్వామి దేవస్థానంలో అన్నదాన సేవా సమితి ఏర్పాటు చేశారు. 2006 నుంచి 2025 ఇప్పటివరకు సుమారు 19 సంవత్సరాలు గా అయ్యప్ప మాల ధారలకు అన్నదాన సేవలు చేస్తూ,చేయిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలిచారు. అయ్యప్ప భక్తులను, అన్నదాతలను మీనుగ వెంకటేశులు ఆకర్షించటంలో కొట్టినపిండి.

- 2002లో తొలిసారిగా ఆయన అయ్యప్ప మాలను స్వీకరించి,ప్రస్తుతం దేవస్థానంలో గురు స్వామిగా కొనసాగుతున్నారు

- వృత్తి రీత్యా ఆయన పంచాయతీరాజ్ జే ఈ గా ఉన్నప్పుడు మొదలుపెట్టిన అన్నదాన సేవా సమితి కార్యక్రమాలు ప్రస్తుతం ప్రమోషన్ లో మడకశిర పంచాయతీరాజ్ డిఈఈ గా కొనసాగుతున్నారు.

- అటు వృత్తిరీత్యా ఇటు ఆధ్యాత్మికంగా ఎలాంటి అరమరికలు లేకుండా అన్నదాన సేవకుడిగా అయ్యప్ప భక్తుల్లో సుస్థిర స్థానం, చెరగని ముద్ర వేసుకున్నారు. భక్తులు

- ఇతోదికంగా అన్నదాన సేవకు ప్రీతి పాత్రులు కావాలన్నదే ఆయన ఆకాంక్ష.. ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు.

## ఉరవకొండలో పందుల గుంపు విహారం.

### - సింహం సింగల్ గా వస్తుంది.. పందులే గుంపులుగా వస్తాయి డైలాగ్ నిజం చేసిన పందులు



ఉరవకొండ, జనవరి 4 (అనంత ప్రభ)

ఉరవకొండలో యదేచ్ఛగా పందుల గుంపు విహారిస్తున్నాయి నాన్న సింహం సింగల్ గా వస్తుంది. పందులే గుంపులుగా వస్తాయి అన్న సినిమా డైలాగును అవి నిజం చేస్తున్నాయి. అవి గుంపులు గుంపులుగా పట్టణంలో సంచరిస్తున్నాయి. వాటిని నిరోధించి ఊరికి ఆవల పెంచుకునే విధంగా పెంపకం దారులకు నోటీసులు మంజూరు చేయాలని పట్టణ ప్రజలు కోరతున్నారు.

- గతంలో తాసిల్దార్ కార్యాలయావరణంలో గాడిదల బెడద ఉండేది. కార్యాలయానికి ద్విచక్ర వాహనంలో వచ్చిన లబ్ధిదారులను ఢీ కొట్టి ప్రమాదాలకు గురి చేసేవి. ప్రస్తుతం పందుల బెడద అధికమైందని ప్రజలు వాపోతున్నారు.

- ఇది ఇలా ఉంటే పట్టణంలోని ప్రముఖ కూడల్లో ఆవులు ట్రాఫిక్కు ఇబ్బందులు కలిగిస్తున్న విషయాలు తెలిసిందే. గోవుల యజమానులు పాలు పిదికిన పిమ్మట బయటికి వదిలేస్తున్నారు. దీంతో అవి రహదారుల మీద మేత కోసం అడ్డదిడ్డంగా అవరోధాలు కల్పిస్తున్నాయి.

- గడియారం స్తంభం వద్ద కూరగాయల విక్రేతలు ఉన్నారు. కొందరు అక్కడ వేస్టేజ్ పడేయటంతో వాటికోసం వెంపర్లాడుతుంటాయి. తద్వారా వాహన ప్రమాదాలకు గురికావాల్సి వస్తోంది.

- గత 25 సంవత్సరాలుగా మేజర్ గ్రామపంచాయతీలో సానిటరీ ఇన్స్పెక్టర్ లేరు. పారిశుద్ధ చర్యలు చేపట్టడంలో పంచాయతీ అధికారి పాలకపక్షం చోద్యం చూస్తున్నారనే విమర్శలు మూట కట్టుకుంటున్నారు. పందులు, పశువుల బెడదను నివారించే దిశగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అంగన్వాడీలు



కూడేరు, జనవరి 4 (అనంతప్రభ)

కూడేరు మండల కేంద్రం మండల పరిధిలోని పలు గ్రామాల నుండి అంగన్వాడీ కార్యకర్తలు సిఐ రాజుని మర్యాదపూర్వకంగా కలిసి 2025 నూతన సంవత్సర సందర్భంగా పూల బోకే లో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు శ్యామల,ఈ. భూలక్ష్మి,ఎం. రామాంజి నమ్మ, బి పారిజాత, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి సెంటర్ లను తనిఖీ చేసిన ఐసీడీసీ ప్రాజెక్ట్ సిడిపిఓ శ్రీదేవి



కూడేరు, జనవరి 4 (అనంతప్రభ)

కూడేరు మండలంలో ని కూడేరు, అంతర గంగా,అంగన్వాడి సెంటర్ లను ను శనివారం ఐసిడిసి ప్రాజెక్టు సిడిపిఓ శ్రీదేవి తనిఖీ చేశారు.అంగన్వాడి కేంద్రంలోని పిల్లల హాజరు, రికార్డులు, తదితర విషయాలను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి నెల 5వ తారీకు జరిగే ఎడ్యుకేషన్ చైల్డ్ ఎర్లీ డే సందర్భంగా, పిల్లలకు పాటలు,ఆటల పోటీలు, నంబరింగ్ ఆటలు నిర్వహించామని తెలిపారు, గెలిచిన పిల్లలకు బహుమతులు,ఇచ్చాము అని స్వీట్ లు పంపిణీ చేసాము అని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఐసిడిసి ప్రాజెక్టు సిడిపిఓ శ్రీదేవి కూడేరు అంగన్వాడి కార్యకర్తలు కుమారి ,లక్ష్మీ దేవి, ఆయాలు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా విజయవంతమైన రెవెన్యూ సదస్సులు



కూడేరు, జనవరి 4 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని చోళసముద్రం గ్రామంలో స్థానిక సర్పంచ్ వడ్డే రమాదేవి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు.ఈ ఈ రెవెన్యూ సదస్సుకు మండల రెవెన్యూ అధికారులు పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీలను పరిశీలించి అర్హత మేరకు సమస్యల పరిష్కార దిశగా ప్రయత్నిస్తామని రెవెన్యూ అధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజు వైస్ సర్పంచ్ చంద్రశేఖర్, తెదేపా మండల మురళి, స్థానిక తెదేపా యూత్ నాయకులు చంద్రబాబు నాయుడు, మరియు మండల,గ్రామ స్థాయి అధికారులు పాల్గొనడం జరిగింది.కార్యక్రమాన్ని విజవంతం చేసినందుకు గ్రామ ప్రజలకు మండల రెవెన్యూ అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేరు ఆయేషా సిద్ధికి, చోళసముద్రం గ్రామ రెవెన్యూ అధికారి గోపాల్, శంకర్ నారాయణ, లింగారెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనపథకం ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, జనవరి 3 (అనంత ప్రభ)

భూ సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ . శుక్రవారం సింగనమల మండలం పెరవలి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందన్నారు. 6.12.2024 నుండి 08.01.2025 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిశింగనమల, జనవరి 4 (అనంత ప్రభ)

రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు విద్యా శాఖ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేసింది.ఈ నేపథ్యంలో శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని నియోజవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రారంభించారు.ఎమ్మెల్యే విద్యార్థులకు భోజనాన్ని వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి ఇంటర్ విద్యాభ్యాసం కొరకు వచ్చే విద్యార్థుల సంఖ్య అధికము అంతేగాక విద్యార్థుల తల్లిదండ్రులు వేరే పనులకు వెళ్లడం వలన సకాలంలో క్యారేజీ కట్టలేకపోతున్నారు.మధ్యాహ్నం బయట భోజనం చేస్తే అదనంగా డబ్బు ఖర్చు అవుతుందని పస్తులుంటున్నారు. ఆకలితో చదువు మీద దృష్టి పెట్టలేకపోతున్నారని.ఇటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి పడుతున్న సమస్యల పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరణ చేయడం జరిగింది.

అంతేకాకుండా ప్రవేశాల సంఖ్యను పెంచేందుకు,అలాగే ఉత్తీర్ణత శాతం పెరుగుదలకు,పౌష్టికాహార లోపం లేకుండా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చర్యలు చేపడుతున్నారు.

గత టీడీపీ ప్రభుత్వంలో అమలుచేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని జగన్ సర్కార్ పక్కన పెడితే,కూటమి ప్రభుత్వం తిరిగి అమలు చేయడం పట్ల విద్యార్థులు,తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో,కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇలాంటి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతుందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హామీ ఇచ్చారు. ఎంతోమంది ఆకలి తీర్చి చరిత్రలో నిలిచిపోయిన శ్రీమతి డొక్కా సీతమ్మ ఈ మధ్యాహ్న భోజన పథకానికి పెట్టాలని సూచించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ పథకాన్ని అమలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుంచడం జరుగుతోందని తెలిపారు. గ్రామస్థాయిలో భూ సమస్యలు ఏమున్నాయో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అవకాశం ఉన్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, సమస్యలు రస్తా, సరిహద్దులు, వంటి వాటిపై రెవెన్యూ సదస్సులలో గ్రీవెన్స్ వస్తున్నాయని, కుటుంబ పరిధిలో భూ సమస్యల పరిష్కారానికి వారు కూడా సహకారం అందించాలన్నారు. ఈ సదస్సులను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ సదస్సులలో నిబంధనల మేరకు ప్రతి లబ్ధిదారునికి లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు, నియోజకవర్గంలో ప్రత్యేక అధికారి మల్లికార్జునుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ జహీర్ అస్లాం, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఆయా శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.







# అధిక రక్తపోటును అదుపులో ఉంచాలా? పాలలో ఇది కలుపుకొని తాగండి



ప్రపంచంలో అధిక శాతం మంది హైపర్ టెన్షన్ లేదా హైబీపీతో బాధపడుతున్నట్టు అంచనా. చాలామందిలో హై బీపీ తీవ్ర స్థాయికి చేరుకునే వరకు పట్టించుకోరు. ఆ తర్వాత వైద్యుడు వద్దకు పరుగులు తీస్తారు. తలనొప్పి, జ్వరం, ఒళ్ళు నొప్పులు, దగ్గు వంటివి బీపీ పెరిగితే కనిపించే లక్షణాలు. ఒకప్పుడు వయసు పెరిగాక మాత్రమే హైబీపీ వచ్చేది. ఇప్పుడు 18 ఏళ్ల వయసు నుంచి కూడా హైపర్ టెన్షన్ లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరికి హైబీపీ ఉంటున్నట్టు వైద్యుల అంచనా.

ఇది ఎందుకు వస్తుందో కచ్చితంగా చెప్పలేము. వంశపారంపర్యంగా కూడా హైపర్ టెన్షన్ వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆధునిక కాలంలో ఆరోగ్యకరమైన ఆహారం తినడం తగ్గించేసింది యువత. ప్రాసెస్డ్ ఫుడ్, పిజ్జాలు, బర్గర్లు, నిల్వచేసిన మాంసం, కూల్ డ్రింకులు, ఫ్రిజ్ లో ఎక్కువ కాలం నిల్వ చేసిన పదార్థాలు తినడం వల్ల కూడా హైబీపీ వస్తున్నట్లు అంచనా. ఉప్పు అధికంగా వాడడం వల్ల హై బీపీ త్వరగా వచ్చేస్తుంది. టెన్షన్ కూడా హైబీపీ వచ్చే అవకాశాన్ని పెంచుతున్నట్టు వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ లో ఎక్కువగా తిరిగేవారు ఈ టెన్షన్ బారిన పడుతున్నారు.

ఆయుర్వేదం ప్రకారం అధిక రక్తపోటు వాత, పిత్త, కఫ అనే మూడు దోషాలలో అసమతుల్యత వల్ల వస్తుంది. శరీరంలో టాక్సిన్స్ చేరడం, చెడు జీవనశైలి, వ్యాయామం లేకుండా నిశ్చలంగా ఉండడం, జీవక్రియ సరిగా జరగకపోవడం వంటివి కూడా అధిక రక్తపోటుకు కారణాలు. అయితే ఆయుర్వేదంలో అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచే ఒక అద్భుత ఔషధం ఉంది.

ఇదొక్కటి చాలు

హైబీపీ బారిన పడినవారు దాన్ని అదుపులో ఉంచాలనుకుంటే ఆయుర్వేదం చిట్కాను సూచిస్తోంది. ప్రతిరోజు ఉదయం పాలలో రెండు మూడు గ్రాముల అర్జున బెరడు పొడిని కలుపుకొని తాగాలి. ఇది రక్తపోటును తగ్గించడమే కాదు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే శక్తివంతమైన ఔషధం.

దీన్ని ఎలా చేయాలంటే

ఈ పానీయాన్ని ఇంట్లో సులభంగా చేసుకోవచ్చు. ముందుగానే అర్జున చెట్టు బెరడు పొడిని కొని ఇంట్లో పెట్టుకోవాలి. ఒక కప్పు పాలను మరిగించి గోరువెచ్చగా ఉన్నప్పుడు ఈ పొడిని వేయాలి. ఇలా రోజుకు రెండుసార్లు ఈ పాలను తాగడం వల్ల మార్పు మీకే కనిపిస్తుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. అలాగే తాజా ఆకుకూరలు, కూరగాయలు తింటూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. దీని వల్ల రక్తపోటు పెరగదు. అర్జున చెట్టు ఎక్కడైనా కనిపిస్తే దాని బెరడు ఒలిచి ఎండబెట్టుకుని పొడి చేసి దాచుకోండి.

# భోజనం తర్వాత ఇలా చేయాలంటున్న ఆయుర్వేదం - శతపల్లి అంటే?

చురుగ్గా ఉండేందుకు కేవలం తినే భోజనం మాత్రమే కాదు, తిన్న తర్వాత చేసే పనుల మీద కూడా శ్రద్ధ పెట్టాలని ఆయుర్వేదం చెబుతోంది. మనదేశానికి చెందిన పురాతనమైన శతపల్లి అనే ఒక కాన్సెప్ట్ ఉంది. దీని ప్రకారం భోంచేశాక షికారుకు వెళ్లమని చెబుతున్నారు. అలాగే భోజనం తర్వాత 100 అడుగులు నడవాలనే సూచన కూడా ఉంది. దీనిని షట్పావళి అంటారు. నితికా కోహ్లీ అనే ఆయుర్వేద డాక్టర్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా దీనిపై పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు.

పూర్వకాలం నుంచి జీర్ణక్రియకు తోడ్పడే మంచి అలవాటుగా షట్పావళి రుజువైంది. భోజనం చేసిన తర్వాత 100 అడుగుల దూరం నడవడం జీర్ణవ్యవస్థకు చక్కని అలవాటుగా పరిణమిస్తుందని నితికా కోహ్లీ అంటున్నారు. వాకింగ్ లేదా జాగింగ్ శరీరాన్ని ఫిట్ గా ఉంచే మంచి వ్యాయామంగా నిపుణులు చెబుతున్నారు. కేవలం ఫిట్ గా ఉండడం బరువు అదుపులో పెట్టుకోవడం మాత్రమే కాదు ఇది జీర్ణవ్యవస్థను కూడా క్రమశిక్షణలో ఉంచుతుంది. భోజనం తర్వాత వంద అడుగులు నడవడం వల్ల కలిగే లాభాల గురించి మరో ఆయుర్వేద నిపుణులు డాక్టర్ శ్రీవాస్తవ వివరించారు



జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది.
భోజనం తర్వాత నడిస్తే ఎక్కువ కాలరీలను బర్న్ చెయ్యడం సాధ్యమవుతుంది.
రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.
ట్రైగ్లిజరాయిడ్ల నియంత్రణకు తోడ్పడుతుంది.
తీసుకున్న ఆహారంలోని పోషకాలు కూడా త్వరగా శరీరానికి అందుతాయి.

డయాబెటిస్‌తో బాధపడుతున్నవారు భోజనం తర్వాత చిన్నగా నడిస్తే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉన్నట్టు స్పోర్ట్స్ మెడిసిన్ అనే జర్నల్ లో పేర్కొన్నారు. ఆయుర్వేదంలో సూచించిన ఈ పురాతన చిట్కా శట్పావళి చాలా ప్రయోజనకర ప్రక్రియ. భోజనం తర్వాత నిద్రపోయే అలవాటు ఉంటుంది చాలా మందిలో. అది శరీరంలో కఫం, కొవ్వు పెరగడానికి కారణం అవుతుంది. అంతేకాదు జీర్ణక్రియ కూడా నెమ్మదిస్తుంది. భోజనం తర్వాత వెంటనే నీళ్లు తాగడం కూడా జర్ణక్రియ నెమ్మదించడానికి కారణం కావచ్చని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అంతేకాదు ఈ అలవాటు బరువు పెరగడానికి కూడా కారణం అవుతుందట. భోజన సమయంలో లేదా భోజనం తర్వాత వెంటనే నీళ్లు తాగకూడదు. రెండు భోజనాల విరామ సమయంలోనే నీళ్లు తాగడం మంచిదనేది నిపుణుల సూచన.

# శెనగపిండి కోవా, చూస్తేనే నోరూరిపోతుంది

శెనగపిండి అనగానే అందరికీ గుర్తొచ్చేవి పకోడీలే, బజ్జీలే. కానీ వీటితో తీయటి కోవాలు కూడా తయారు చేయచ్చు. కోవాల పేరు చెబితేనే నోరూరిపోతుంది చాలా మందికి. పాలను విరగ్గొట్టి చేసే కోవాలే అధికంగా తింటూ ఉంటారు. ఈసారి శెనగపిండితో వండి చూడండి, చాలా టేస్టీగా ఉంటాయి. ఒక్కసారి తింటే మళ్లీ మళ్లీ తినాలపిస్తుంది. నోరూరిపోవడం ఖాయం.



కావాల్సిన పదార్థాలు
శెనగపిండి - ఒక కప్పు
పాల పొడి - పావు కప్పు
నెయ్యి - అర కప్పు
కొబ్బరి తురుము - అర కప్పు
పంచదార పొడి - ముప్పావు కప్పు
పాలు - ఒక కప్పు

తయారీ ఇలా
1. ముందుగా స్టవ్ మీద కళాయి పెట్టి అర స్పూను నెయ్యి వేయాలి. అందులో శెనగపిండి వేసి వేయించాలి.
2. అవి కొంచెం రంగు మారాక మరికొంచెం నెయ్యి వేసి కలపాలి. రెండు మూడు నిమిషాలు వేయించాలి.
3. అందులో పాల పొడి, కొబ్బరి తురుము వేసి వేయించాలి.
4. అన్నింటినీ బాగా కలిసేలా గరిటెతో కలపాలి.
5. రెండు నిమిషాలు తరువాత పాలు వేసి బాగా కలపాలి.
6. రెండు మూడు నిమిషాలు వేయిస్తే కళాయి అడుగు నుంచి మిశ్రమం వదిలి అంతా కలిపి ఓ ముద్దలా మారుతుంది.
7. ఇప్పుడు పంచదార పొడి వేసి కలపాలి.
8. పంచదార కరిగి ఆ మిశ్రమంలో కలుస్తుంది. రెండు మూడు స్పూన్ల నెయ్యి కూడా వేసి కలపాలి.
9. మిశ్రమం దగ్గరగా కోవాలా అయ్యే వరకు ఉంచి మంటను కట్టేయాలి.
10. మిశ్రమం కాస్త చల్లారాక చేతికి నెయ్యి రాసుకుని కోవాలా ఒత్తుకోవాలి.
11. మీకు కావాలనుకుంటే నట్స్ ను కూడా కలుపుకోవచ్చు. కోవాపై ఒక బాదం పప్పునో, జీడిపప్పునో పెట్టుకోవచ్చు.

శెనగపిండి ఉపయోగాలు...
శెనగపిండితో చేసే వంటకాలు అధికంగా పకోడీలు, బజ్జీలు, మోతిచూర్, బేసన్ లడ్డూలే. కానీ కోవా కూడా చేయొచ్చని తెలుసా? ఇది చాలా టేస్టుగా ఉంటుంది. శెనగపిండి మితంగా తింటే చాలా మంచిది కూడా. ఒక శెనగపిండి ద్వారా 356 కేలరీల శక్తి అందుతుంది. ప్రొటీన్లు, కార్బోహేడ్రేట్లు, విటమిన్ బి6, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఫైబర్ కూడా అందుతుంది. అన్నట్టు ఇది గ్లూటెన్ ఫ్రీ కూడా. కాబట్టి గోధుమల కన్నా మంచిదనే చెప్పుకోవాలి. దీని గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ కూడా తక్కువ. కాబట్టి డయాబెటిక్ రోగులకు కూడా మేలే జరుగుతుంది. ఇందులో ఉండే పీచు పదార్థాలు గుండెకు ఎంతో మేలు చేస్తుంది. శెనగపిండితో చేసిన వంటకాలు తినడం వల్ల బరువు కూడా పెరగరు. అలెర్జీలు కూడా రావు. ఏవైనా అలెర్జీలు ఉన్న వారు శెనగపిండి తో చేసే వంటకాలు తినడం వల్ల వారికి ఆ లక్షణాలు తగ్గుతాయి. రక్తహీనత ఉన్న వారికి శెనగపిండి మంచి ఎంపిక. ఇది రక్తహీనత సమస్యను తగ్గిస్తుంది. రక్తపోటును నివారిస్తుంది. ఇది ఎదిగే పిల్లలకు చాలా అవసరం. దీనిలో గ్రోత్ హార్మోన్లు అధికం.

# టేస్టీ టమాటో పులావ్, పిల్లలకు బెస్ట్ ఫుడ్

టమోటాలతో సింపుల్ గా చేసే వంటకాలలో టమోటా పులావ్ ఒకటి. దీని రుచి అదిరిపోతుంది. పిల్లలకు ఇది బెస్ట్ ఫుడ్ అని చెప్పుకోవచ్చు. లంచ్ బాక్సుకు ఇది మంచి రెసిపీ. పిల్లలు, పెద్దలు ఇద్దరికీ మంచి ఫుడ్ ఇది. వండడం కూడా చాలా సులువు. అరగంటలో ఇది రెడీ అయిపోతుంది. దీన్ని తింటే ఫుల్ మీల్స్ తిన్నట్టే ఉంటుంది. అది కూడా వేడివేడిగా తింటే ఆ రుచే వేరు

కావాల్సిన పదార్థాలు, బాస్మతి బియ్యం - రెండు కప్పులు
టమోటా ముక్కలు - ఒక కప్పు,ఉల్లిపాయ - ఒకటి
నెయ్యి - రెండు స్పూనులు, కారం - ఒక స్పూను
పసుపు - అర స్పూను, ఉప్పు - రుచికి సరిపడా
కొత్తిమీర తరుగు - నాలుగు స్పూన్లు, నూనె - నాలుగు స్పూన్లు
కరివేపాకులు - గుప్పెడు, జీడిపప్పులు - ఎనిమిది
అల్లం తరుగు - ఒక స్పూను, వెల్లుల్లి తరుగు - ఒక స్పూను
పచ్చిమిర్చి - రెండు, గరం మసాలా - ఒక స్పూను

తయారీ ఇలా
1. బియ్యం బాగా కడిగి పొడిగా వచ్చేలా అన్నం వండి పక్కన పెట్టుకోవాలి. కాస్త నూనె వేసి వండితే అన్నం పొడిగా వస్తుంది.

2. స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి. ఉల్లిపాయ తరుగు, పచ్చిమిర్చి, అల్లం తరుగు, వెల్లుల్లి తరుగు వేసి వేయించాలి.

3. టమాటో ముక్కలు వేసి కలపాలి. మూత పెడితే టమాటోలు బాగా మగ్గుతాయి.

4. పసుపు, ఉప్పు, కారం వేసి బాగా కలపాలి. అన్ని ఉడికాక గరం మసాలా పొడి వేయాలి.

5. అందులో ఒక స్పూను నెయ్యి కూడా వేస్తే మంచి టేస్టు వేస్తుంది.

6. అందులో వేయించిన జీడిపప్పులు, కొత్తిమీర తరుగు కూడా వేసి కలపాలి.

7. ఇప్పుడు ఉప్పు కూడా వేసి బాగా కలపాలి.

8. స్టవ్ కట్టేసి అందులో ఉడికిన అన్నాన్ని వేసి కలపాలి. కలిపేటప్పుడు ముద్దయ్యేలా కాకుండా పొడిపొడిగా కలపాలి.

9. అంతే టమోటా పులావ్ రెడీ అయినట్టే.

టమోటా ప్రయోజనాలు...
1. టమోటాలు చర్మం, జుట్టుకు ఎంతో మంచివి. ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది క్యాన్సర్ రాకుండా అడ్డుకుంటుంది.
2. మధుమేహులు టమోటాలను తినడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. ఇందులో ఉండే క్రోమియం ఉండడం వల్ల చక్కెర స్థాయిలు తగ్గుతాయి.
3. ఇవి మీ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇందులో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది ఒత్తిడి హార్మోన్లను నియంత్రిస్తుంది.
4. ఇందులో ఉండే లైకోపీన్ ప్రొస్టేట్, పొట్ట, కొలొరెక్టల్ క్యాన్సర్ వంటివి రాకుండా అడ్డుకుంటుంది. క్యాన్సర్ కణాల పెరుగుదలను ఇది అడ్డుకుంటుంది.




AP 4PG 05 12 2025 SUNDAY qxp_Layout 1 05-01-2025 05:41 AM Page 4



# నా షేప్‌లతోనే షేక్ చేస్తా అంటున్న మృణాల్.. ఒకప్పుడు వణికిపోయేదట





ఒక్క నార్త్‌లోనే కాకుండా సౌతిండియన్ సినిమా దగ్గర కూడా మంచి ఫేమ్ ఉన్న హీరోయిన్స్ ఒకింత తక్కువే ఉంటారని చెప్పాలి. కెరీర్‌లో తొలుత హిందీ ఇండస్ట్రీలో పరిచయం అయ్యినప్పటికీ తెలుగులో వచ్చి సూపర్ సక్సెస్ అయ్యిన హిందీ బ్యూటీల లిస్ట్ తీస్తే ఈ మధ్యకాలంలో ఒక్క మృణాల్ ఠాకూర్ తప్ప మరో పేరు కనిపించదు. ఇలా మృణాల్ తెలుగులో అడుగు పెట్టిన మొదటి సినిమాతోనే స్టార్ అయ్యిపోయింది. తన మార్క్ ప్రెజెన్స్ అందంతో "సీతారామం"లో తెలుగు ప్రేక్షకులను అలరించింది. అయితే ఇందులో ఎంతో హోమ్లీగా కనిపించినప్పటికీ మృణాల్ ఠాకూర్‌లో యువతని రెచ్చగొట్టే హాట్ షేడ్ కూడా ఉంది. ఆ సినిమా తర్వాత మృణాల్ ఇచ్చిన అందాల విందు కూడా అంతా ఇంతా కాదు. ఇలా మృణాల్ ఠాకూర్ తన సోషల్ మీడియాలో పెట్టె పలు హాట్ పిక్స్ ఇంటర్నెట్‌ని షేక్ చేస్తాయి.

అయితే తనపైనా బాడీ షేమింగ్ సహా పలు విమర్శలు లేకపోలేదు. మృణాల్ ఠాకూర్ స్కిన్, తన ఆకృతిపై చాలా కామెంట్స్ సోషల్ మీడియాలో గతంలో వచ్చాయి. కానీ నెమ్మదిగా దానినే మృణాల్ ప్లస్ గా మార్చేసుకుంది. మరి ఇటీవల ఆమె పాల్గొన్న పాడ్ కాస్ట్ నుంచి తన ఇంట్రెస్టింగ్ కామెంట్స్ ఇపుడు వైరల్ అవుతున్నాయి. తాను బ్యూటీ స్టాండర్డ్స్‌ని మారుస్తానని స్ట్రాంగ్‌గా చెబుతుంది.

అదెలా అంటే నా బాడీ కర్వ్ తోనే మారుస్తా అని చెబుతుంది. గతంలో నా బాడీ విషయంలో కొన్ని రకాల డ్రెస్‌లు వేసుకోవాలి అంటే చాలా భయపడేదాన్ని కానీ ఇపుడు దానినే ప్లస్‌గా చేసుకుంటున్నాను. ప్రతీ భారతీయ మహిళ ఇండియా రోడ్స్‌పై నడిచేటప్పుడు చాలా అందంగా మంచి ఆకృతితో కనిపిస్తారు. సో అలానే తాను కూడా తన షేప్స్ తోనే బ్యూటీ స్టాండర్డ్స్ ని మారుస్తానని బలంగా చెబుతుంది.

దీనితో తన అందాల విషయంలో చేసిన కామెంట్స్ ఇపుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడమే కాకుండా తన దమ్ము చూసి తన ఫ్యాన్స్ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇదిలా ఉండగా ఈ ఏడాదిలో రెండు తెలుగు సినిమాలు ది ఫ్యామిలీ స్టార్‌లో హీరోయిన్‌గా కనిపించగా నెక్స్ట్ రెబల్ స్టార్ ప్రభాస్ భారీ చిత్రం కల్కి 2898 ఏడీలో చిన్న క్యామియో పాత్ర కూడా చేసింది.

ఇవి కాకుండా లేటెస్ట్‌గా యంగ్ హీరో అడివి శేష్ సరసన "డెకాయిట్"లో ఓ సీరియస్ రోల్‌లో మృణాల్ చాలా కాలం తర్వాత కనిపించబోతుంది. ఇదిలా ఉండగా తెలుగు సినిమాలు మాత్రమే కాకుండా హిందీలో కూడా పలు సినిమాలలో మృణాల్ నటిస్తోంది. అలాగే రెబల్ స్టార్ ప్రభాస్ సరసన ఓ సినిమా చేస్తుంది అన్నట్టుగా ఫిలింనగర్ టాక్ వచ్చింది కానీ అవి నిజం కాదని తేలిపోయాయి.

# బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్‌పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపా-రు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# రష్మిక మందన్నపై మహేష్ ఫ్యాన్స్ ఫైర్ .. అంతలా ఏం చేసిందంటే..





ఇప్పుడు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది ఖచ్చితంగా నేషనల్ క్రష్ రష్మికా మందన్నానే అని చెప్పాలి. కాగా రష్మికా వరుస సెన్సేషనల్ హిట్స్‌తో తెలుగు మార్కెట్‌లోనే కాకుండా పాన్ ఇండియా లెవెల్లో పలు సినిమాలు చేస్తూ ఫుల్ గా బిజీగా ఉంది.

కాగా రష్మిక హీరోయిన్‌గా బాగానే సెటిల్ అయ్యినప్పటికీ మిగతా హీరోయిన్స్ నుంచి వేరు చేసేలా మంచి స్టార్డం ఉన్నప్పటికీ.. అదే ఇతర హీరోయిన్స్ నుంచి ఈమెని మరో విషయంలో కూడా సెపరేట్ చేస్తుంది. రష్మికకి సినీ పరిశ్రమలో ఎన్ని హిట్స్ తో మంచి ట్రాక్ రికార్డు ఉందో అదే విధంగా సోషల్ మీడియాలో కూడా పలు ట్రోల్స్, విమర్శలను తాను ఎప్పటి నుంచో ఎదుర్కొంటూ వస్తుంది.

తన లుక్స్ పరంగా కూడా ట్రోల్స్ పడేవి. రీసెంట్ గానే పుష్ప 2 ప్రమోషన్స్ లో తన లుక్ చూసి చాలా మంది మైఖేల్ జాక్సన్ లా ఉందంటూ కామెంట్స్ చేశారు. ఈ తర్వాత పీలింగ్స్ సాంగ్ లో తన హాట్ చూసి కూడా చాలా కామెంట్స్ వచ్చాయి. ఇలా రష్మిక విషయంలో మాత్రం ఎప్పటికపుడు ఏదొక అంశం సోషల్ మీడియాలో హైలైట్ అవుతుంది. కానీ లేటెస్ట్ గా మహేష్ అభిమానుల ఆగ్రహానికి రష్మిక గురయ్యింది.

తాను రీసెంట్ గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలు మర్చిపోయింది. ఆమెకి తాను లైఫ్ లో చూసిన మొదటి సినిమా ఏది అంటే తమిళ సూపర్ హిట్ చిత్రం "ఘిల్లి" అని చెప్పుకొచ్చింది. నేను ఎప్పుడు నుంచో దళపతి విజయ్ ఫ్యాన్ అని ఆ సినిమానే మొదట చూసాను అని చెప్పింది. కానీ ఈ చిత్రం మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాకి రీమేక్ అని తర్వాత తెలిసిందని చాలా కాన్ఫిడెంట్ గా చెప్పేసింది రష్మిక.

దీనితో ఈ పాయింట్ సోషల్ మీడియాలో మహేష్ ఫ్యాన్స్ కి ఆగ్రహం తెప్పింది. మహేష్ బాబు సినిమా "ఒక్కడు" కి రీమేక్ గా "ఘిల్లి"ని విజయ్ చేశారని.. దానిని కూడా రష్మిక ఇలా మార్చేయడం బాలేదు అంటూ సూపర్‌స్టార్ అభిమానులు మండిపడుతున్నారు. మినిమమ్ ఓ తెలుగు స్టార్ సినిమాల గురించి ఐడియా లేదు అన్నట్టుగా ఏకిపారేస్తున్నారు. అలాగే ఇతర నెటిజన్స్ కూడా రష్మిక ఇలా అనేసింది ఏంటి అని కూడా నవ్వుకుంటున్నారు.

నిజానికి విజయ్ .. మహేష్ బాబు చేసిన పోకిరి సినిమాని కూడా రీమేక్ చేసి తమిళ్ లో హిట్ కొట్టాడు. మరి రష్మిక ఆ రెండు సినిమాల విషయంలో కన్ఫ్యూజ్ అయ్యిందో ఏమో కానీ ఇపుడు ఇలాంటి సమాధానం చెప్పి బుక్కయ్యిపోయింది. ఘిల్లి సినిమా నుంచి చార్ట్ బస్టర్ సాంగ్ అపిడి పోడే పోడే సాంగ్ కి చాలా సార్లు డాన్స్ చేశాను అంటూ కూడా చెప్పుకొచ్చింది. మరి మహేష్ బాబుతో కూడా సరిలేరు నీకెవ్వరు అనే సినిమా చేసింది కానీ మహేష్ బాబు ఏయే సినిమాలు చేసాడో అనేది రష్మికకు తెలియకపోవడం మాత్రం ఆశ్చర్యకరం.

# బచ్చల మల్లి మూవీ రివ్యూ అండ్ రేటింగ్

చిన్నతనంలో చదువుల్లో బచ్చల మల్లి (అల్లరి నరేష్) టాప్ స్టూడెంట్ మాత్రమే కాకుండా పదో తరగతిలో మెరిట్ స్టూడెంట్. అయితే ఓ కారణంగా తండ్రిపై విపరీతమైన ద్వేషం పెంచుకొంటాడు. తన తల్లికి తండ్రి చేసిన అన్యాయానికి మానసికంగా చలించిపోవడమే కాకుండా వీధి రౌడీగా మారిపోతాడు. మద్యం, మగువలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొంటాడు. అలాంటి పరిస్థితుల్లో మల్లి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) వస్తుంది.


ఉన్నత చదువులు చదువుతాడనుకొన్న మల్లీ జీవితం రోడ్డు పాలు కావడానికి కారణమేమిటి? తండ్రిపై పీకల్లోతు ద్వేషాన్ని ఎందుకు పెంచుకొన్నాడు? తండ్రిపై కోపం తన జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించింది? కావేరి తన జీవితంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలు ఎఫెక్ట్ ఏమిటి? జీవితాన్ని అస్తవ్యస్తం చేసుకొన్న మల్లీ ప్రేమను కావేరి ఫ్యామిలీ అంగీకరించిందా? మల్లి జీవితం గాడిన పడిందా? పోలీస్ అధికారి లక్ష్మీ నారాయణ (రావు రమేష్), గణపతి రాజు (అచ్యుత్ కుమార్) పాత్రలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే బచ్చల మల్లి సినిమా కథ.

గాడి తప్పిన మల్లీ జీవితం గురించి చెప్పే ప్రయత్నంలో ఉత్తమ విద్యార్థి లైఫ్ ఎలా ఊగిసలాడిందనే పాయింట్‌తో ఎమోషనల్‌గానే దర్శకుడు సుబ్బు మంగాదేవి మొదలుపెట్టాడు. కానీ రొటీన్ సన్నివేశాలు, కొత్తదనం లేని కథ, కథనాల కారణంగా ఏదో పాత సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ కల్పించినప్పటికీ.. మధ్యలో కొన్ని సీన్లు హృదయానికి టచ్ అయ్యేలా రాసుకోవడం ఆయన ప్రతిభకు అద్దం పట్టిందని చెప్పవచ్చు. రకరకాల ఎమోషన్స్‌తో ప్రీ క్లైమాక్స్ వరకు కథను లాగినట్టు అనిపించినా.. చివరి 20 నిమిషాల్లో స్టోరీని గ్రిప్పింగ్‌గా, ఎమోషనల్‌గా, గుండెను పిండేసేలా చేసిన విధానంతో ఫుల్ మార్కులు కొట్టేశాడనిపిస్తుంది.

కమెడియన్‌గా ముద్ర వేసుకొన్నప్పటికీ.. ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో, మహర్షి లాంటి సినిమాలతో నటుడిగా తనలోని మరో కోణంతో విశేషంగా అభిమానులు సంపాదించుకొన్న యాక్టర్ అల్లరి నరేష్. తనలోని నటుడిని బయటకు లాగే ప్రయత్నంలో చేసిన చిత్రం బచ్చల మల్లి సినిమాగా చెప్పుకోవచ్చు. మల్లిగా తన పాత్రలో పరకాయ ప్రవేశమే చేశారనే చెప్పాలి. కమెడియన్ నరేష్‌కు ఎక్కడా పొంతనా ఉండదు. ప్రీ క్లైమాక్స్ నుంచి చివరి సీన్ వరకు సినిమాను ఓ రేంజ్‌లో నిలబెట్టడమే కాకుండా అవార్డు విన్నింగ్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారని చెప్పవచ్చు. అల్లరి నరేష్ కెరీర్‌లో మరో బెస్ట్ మూవీగా ఈ సినిమాను చెప్పుకోవచ్చు.

సాంకేతిక విభాగాల విషయానికి వస్తే.. సినిమాటోగ్రఫి, మ్యూజిక్, యాక్షన్ కోరియోగ్రఫి ఈ సినిమాకు ప్లస్ పాయింట్స్. తుని పరిసర ప్రాంతాలను అందంగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. పాటలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. చోటా కే ప్రసాద్ ఎడిటింగ్ సినిమాను గ్రిప్పింగ్‌గా మార్చింది. ఉత్తమ చిత్రాలను అందించే రాజేశ్ దండ అనసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి.

బచ్చల మల్లి సినిమా గురించి ఫైనల్‌గా చెప్పాలంటే.. అల్లరి నరేష్ పెర్ఫార్మెన్స్, యాక్షన్ సన్నివేశాలు, అమృత అయ్యర్‌తో ఎమోషనల్ లవ్ ట్రాక్, ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే ఎమోషనల్ ఎపిసోడ్ సినిమాకు ప్లస్ పాయింట్స్. పాత కథే అయినప్పటికీ.. భావోద్వేగాలు కొన్ని చోట్ల బలంగా వర్కవుట్ అయ్యాయి. అచ్యుత్ కుమార్ పాత్రను మధ్యలోనే వదిలేయడం వల్ల కన్‌ఫ్యూజన్ రేకేత్తుతుంది. హరితేజ ట్రాక్ చాలా బాగుండటమే కాకుండా సీరియస్‌గా నడిచే కథలో కొంత వినోదాన్ని జొప్పించేలా చేసింది. మంచి కంటెంట్, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమా. ఈ వారం థియేటర్‌లో చూడదగిన సినిమాల్లో ఒకటి. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలను ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com